ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాళ్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/



# అంబర్‌పేట అభివృద్ధిలో బీఆర్ఎస్, బీజేపీలు ఘోరంగా విఫలం

**కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకు ప్రచారంలో ప్రజల నుంచి మంచి స్పందన • నియోజకవర్గంతో తన గెలుపు ఖాయం.. మీట్ ది ప్రెస్ లో రోహిణ్ రెడ్డి**



**ఇయ్యాళ్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 4:** అంబర్‌పేట అభివృద్ధిలో బీఆర్ ఎస్ , బీజేపీలు ఘోరంగా విఫలమయ్యాయని అంబర్‌పేట నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రోహిణ్ రెడ్డి విమర్శించారు. శనివారం బర్కత్ పుర లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్ లో ఆయన మాట్లాడారు... నియోజకవర్గానికి 15 ఏండ్ల పాటు బీజేపీ ప్రాతినిధ్యం వహించిందని, 2018 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ ప్రాతినిధ్యం వహించినా ఇక్కడ ఎలాంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, అసంపూర్తిగా ఉన్న ఫ్లై ఓవర్ల దుస్థితి గత 20 ఏళ్లలో నియోజకవర్గ అభివృద్ధిని బీజేపీ, బీఆర్ఎస్‌లు ఏ విధంగా పూర్తిగా విస్మరించాయో రుజువు చేస్తున్నాయని అన్నారు. తనకుఅన్ని వర్గాల నుంచి ముఖ్యంగా యువత, బడుగు బలహీన వర్గాల పూర్తి మద్దతు లభిస్తోందన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల మేనిఫెస్టోకి ప్రజలలో మంచి స్పందన లభిస్తోందని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో తన గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు . నియోకవర్గం నుంచి నాలుగుసార్లు గెలిచిన బీజేపీ నేత, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌పై రోహిణ్‌రెడ్డి విమర్శలు గుప్పించారు.



**రేవంత్ రెడ్డి, మైనంపల్లి హన్మంతరావుల పై మంత్రి మల్లారెడ్డి తీవ్ర విమర్శలు**



**7వ తేదీన బీసీల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి: లక్ష్మణ్**



**తెలంగాణలో ఎన్నికల సందడి..రెండో రోజు నామినేషన్లు దాఖలు చేసిన కీలక నేతలు వీరే..**





అడ్వొకేట్ల సమ్మేళనంలో కేటీఆర్ తో కాలేరు మాటామంతి

## అడ్వొకేట్ ట్రస్ట్‌కు రూ.500 కోట్లకు పెంపు

### న్యాయవాదుల సమ్మేళనంలో కేటీఆర్

**ఇయ్యాళ్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 4:** కేసీఆర్ మళ్లీ సీఎం కాకపోతే రాష్ట్రం అధోగతి పాలవుతుందని మంత్రి కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ జల విహార్ లో శనివారం ఏర్పాటు చేసిన తెలంగాణ న్యాయవాదుల సమ్మేళనంలో అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తో కలసి ఆయన పాల్గొని ప్రసంగించారు. 'ఓ బక్క పలుచని కేసీఆర్ ను ఢీకొట్టేందుకు చాలా మంది ఒక్కటవుతున్నారు. . ఒకటి మాత్రం పక్కాగా చెప్తా. 2014లో ఎవరినీ నమ్ముకోలేదు. ప్రజలనే నమ్ముకున్నాం. 2018లోనూ ప్రజలనే నమ్ముకున్నాం. 2023లోనూ ప్రజలనే నమ్ముకుంటాం. కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని నమ్ముతాం. మిమ్మల్ని నమ్ముతాం.' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అడ్వకేట్లతో కేటీఆర్ ముచ్చటించారు. అడ్వొకేట్ ట్రస్ట్ రూ.500 కోట్లకు పెంచుతామని, న్యాయవాదులకు వైద్య బీమా కూడా పెంచుతామని ప్రకటించారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో న్యాయవాదుల సేవలను కొనియాడారు. విద్యార్థులతో సమానంగా న్యాయవాదులు పోరాడారని ప్రశంసించారు. తాము చేసిన అభివృద్ధి, సంక్షేమమే తమకు విజయం దక్కేలా చేస్తుందని అన్నారు. 'న్యాయవాదులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, కరోనా సమయంలో కాపాడిన వ్యక్తి, 250 మంది అడ్వకేట్లకు సముచిత గౌరవం కల్పించిన సీఎం కేసీఆర్ ఎవరి మీదనో ఎందుకు ఆధార పడాలి. కేసీఆర్ లాంటి నాయకుడు ఉంటేనే తెలంగాణ రాష్ట్రం సురక్షితంగా ఉంటుంది.' అని కేటీఆర్ స్పష్టం చేశారు. న్యాయస్థానాల్లో ఒక్క పైసా ఆశించకుండా తమకు అండగా నిలబడ్డ న్యాయవాదులకు శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.




సమ్మేళనంలో కాలేరును సన్మానిస్తున్న న్యాయవాదులు

# ఇటు నుంచి అటు.. అటు నుంచి ఇటు..!

## జోరందుకున్న జంపింగ్ జపాంగ్ పాలిటిక్స్

- చెబితే ఇంటోల్లే ఓటు వేయని నాయకులు వేల ఓట్లు ప్రభావితం చేస్తామని బిల్డప్
- దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలని అభ్యర్థులకు భారీ ప్యాకేజీల డిమాండ్
- అయోమయంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు
- అభ్యర్థులపై క్లారిటీ రావడంతో రంజుగా మారిన అంబర్ పేట రాజకీయం
- ఇయ్యాళ్టి ' పోల్ పాయింట్' ముచ్చట్లలో స్పెషల్ స్టోరీ




**ఇయ్యాళ్టి POLL POINT ముచ్చట్లు**

**ఇయ్యాళ్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 4:** తెలంగాణ లో అభ్యర్థుల ప్రకటనలో ముందున్న బీఆర్ఎస్ అంబర్ పేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ను రెండో సారి తమ అభ్యర్థిగా ప్రకటించింది. ఇక బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థుల ప్రకట విషయంలో కాస్త లేటైన బీజేపీ అభ్యర్థిగా మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్, కాంగ్రెస్ అభ్యర్థిగా ఖైరదాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా కొనసాగుతున్న సీనియర్ నేత డాక్టర్ రోహిణ్ రెడ్డి బరిలోకి దిగడంతో అభ్యర్థుల విషయంలో క్లారిటీ వచ్చింది. కాగా.. గత ఆరు నెలల మందే నుంచే నియోజకవర్గం బీఆర్ఎస్ లోకి అన్ని పార్టీలలో నుంచి భారీ ఎత్తున వలసల జోరు కొనసాగుతోంది. ఇందులో ఎక్కువగా బీజేపీ, కాంగ్రెస్ నాయకులు కాగా.. తాజాగా కాంగ్రెస్ నుంచి రోహిణ్ రెడ్డి, బీజేపీ నుంచి కృష్ణయాదవ్ బరిలోకి దిగడంతో అంబర్ పేట రాజకీయం రంజుగా మారింది. దీంతో పాటు పలు పార్టీలకు చెందిన కొందరు నాయకుల జంపింగ్ జపాంగ్ పాలిటిక్స్ ఊపందుకున్నాయి. ఆ పార్టీ నుంచి ఈ పార్టీకి.. ఈ పార్టీ నుంచి ఆ పార్టీకి వలసలు జోరందుకున్నాయి. అన్ని ప్రధాన పార్టీల అభ్యర్థులు సైతం ఓట్ల కోసం వలస రాజకీయాలను భారీగా ప్రోత్సహించడంపై ..ఇయ్యాళ్టి ' పోల్ పాయింట్' ముచ్చట్లు

**గత ఆరునెలల ముందు నుంచే బీఆర్ఎస్ లోకి జోరుగా వలసలు**

అధికార బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గత ఆరు నెలల ముందు నుంచే వలస రాజకీయలను ప్రోత్స హిస్తున్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ప్రధాన నేతల నుంచి కార్యకర్తల వరకు ఎవరు పార్టీలోకి వచ్చిన వారికి తగిన ప్రాధన్యమిస్తామని భరోసా కల్పిస్తూ భారీ సంఖ్యలో బీ ఆర్ ఎస్ లోకి ఆహ్వానించారు. దీంతో పాటు పలు సామాజిక కుల సంఘాల నేతలు, యువజన, మహిళా సంఘాల నేతలను కూడా స్వాగతించి బలమైన క్యాడర్ ఏర్పాటు చేసుకోవడంతో పాటు తాజాగా పలు పార్టీల్లో నారాజ్ గా ఉన్న నేతలను చేర్చుకోవడంపై పావులు కలుపుతూనే ఉన్నారు.

**చాపకింద నీరులా కాంగ్రెస్ లోకి వలసల జోరు**

సీనియర్ నేత, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రోహిణ్ రెడ్డి నియోజకవర్గంలో బరిలోకి దిగిన వెంటనే ముందుగా స్థానిక కాంగ్రెస్ శ్రేణుల పూర్తి స్థాయి మద్దతు కూడ గట్టుకోవడంతో పాటు ముఖ్యంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్న ముస్లిం మైనార్టీ నేతలపై కన్నేసినట్లు తెలుస్తోంది. ఆర్భాటంగా కాకుండా చాపకింద నీరులా కొద్ది సమయంలోనే పెద్ద ఎత్తున ముస్లిం మైనార్టీలను పార్టీలో చేర్చుకొనే పనిలోనే నిమగ్నమైనట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ క్యాడర్ తో పాటు బీఆర్ఎస్ మద్దతుగా నిలిచే ఓటు బ్యాంకు ఉన్న ముస్లిం, క్రిస్టియన్స్ మైనార్టీ వర్గాల ఓట్లు రాబట్టు కుంటే తన విజయం ఖాయమన్న ధీమాలో ఉన్నారు. దీంతో ఆయన కూడా పార్టీలోకి వలసల జోరుపై స్పెషల్ ఫోకస్ పెట్టి నట్లు తెలుస్తోంది.

**వలసలపై ఫుల్ ఫోకస్ పెట్టిన బీజేపీ**

గత రెండు రోజుల క్రితమే అనూహ్యంగా బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్ యాదవ్ తన దైన మార్క్ తో వలసలై ప్రధానంగా ఫోకస్ పెట్టారు. అభ్యర్థిగా ప్రకటించిన రోజే పలు పార్టీల్లో నాయకులుగా కొనసాగుతున్న పలు కుల సంఘాల మద్దతు మూకుమ్మడిగా కూడ గట్టుకున్నట్లు తెలుస్తోంది. ఇక బీఆర్ఎస్ పార్టీలో అసంతృప్తిగా ఉన్న నేతలను గుర్తించి.. తమ తమ పార్టీలోకి ఆహ్వానించే ఆపరేషన్ ఆకర్ష్ ను స్పీడప్ చేసింది. అంతర్గతంగా సమావేశాలు నిర్వహిస్తూ.. పార్టీలో చేరికలను పెంచే దిశతో పాటు గతంలో తన టీడీపీ క్యాడర్ తో పాటు తనకున్న పరిచయాలతో పలు పార్టీల నాయకులను బీజేపీలోకి తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నారని సమాచారం.

**పార్టీ మారేందుకు.. జంపింగ్ జపాంగ్ ల భారీ డిమాండ్లు**

అంబర్ పేట నియోజకవర్గంలో ఏ ఇద్దరు కలిసినా వలసలపైనే చర్చ జరుగుతోంది. మూడు ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ వలస రాజకీయాలను భారీగా ప్రోత్సహిస్తున్నాయి. దీంతో జంపింగ్ జపాంగ్ పాలిటిక్స్ కూడా ఊపందుకున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే.. గెలుపే లక్ష్యంగా అన్ని పార్టీల నేతలు పావులు కదుపుతున్నారు. దీంతో దీపం ఉన్నప్పుడే ఇళ్లు చక్కబెట్టుకోవాలి అన్న చందంగా.. పలువురు స్థానిక నాయకులు పార్టీలు మారుతూ.. తమ తమ డిమాండ్లను నెరవేర్చుకుంటున్నారు. తాము చెబితే ఇంటోల్లే కూడా ఓటు వేయని నాయకులు కూడా వేల ఓట్లు ప్రభావితం చేస్తామంటూ అభ్యర్థుల ముందు బిల్డప్ ఇస్తున్నారు. ఎందుకూ పనికి రాని పలు పార్టీలకు చెందిన ద్వితీయ స్థాయి క్యాడర్ సైతం అభ్యర్థులను లక్షల్లో భారీ ప్యాకేజీల డిమాండ్ చేస్తుస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో అభ్యర్థులు ఏం చేయాలో తోచక తలలుపట్టుకుంటున్నట్లు తాజాగా చర్చ జరుగుతోంది....








## జై కారు... జైజై కాలేరు ..

### గోల్నాక ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కాలేరుకు గ్రాండ్ వెల్ కమ్

**ఇయ్యాళ్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 4:** ఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను మరోసారి ఆశీర్వదించాలని బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రజలను కోరారు. శనివారం గోల్నాక డివిజన్ వీరన్న గుట్ట శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వీరన్న గుట్ట, గోవింద్ నగర్ తదితర ప్రాంతాల్లో ఆయన తన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల మద్దతు కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలు అమలు కావడంతో ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఎంతగానో విశ్వసిస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో అభివృద్ధిని చూసి ప్రజలంతా బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ పరిపాలనకు జనం జేజేలు పలుకుతున్నారని అన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ నాన్ స్టాప్ ప్రచారం..

### 15 రోజులు.. 54 సభలు.. మలి విడత షెడ్యూల్ ఇదే..




**ఇయ్యాళ్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 4:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో హ్యాట్రిక్ టార్గెట్‌గా బీఆర్ఎస్ ప్రచారపర్వంలో దూసుకెళ్తోంది. రంగంలోకి దిగిన భారత రాష్ట్ర సమితి అధినేత, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు ప్రజాశీర్వాద సభలతో జోష్‌ను పెంచుతున్నారు. ఇప్పటికే మొదటి విడత ప్రచారం కొనసాగుతోంది. ఈ క్రమంలో సీఎం కేసీఆర్ 9న నామినేషన్ వేయనున్నారు. ఆ ఆరువాత ప్రచారానికి స్వల్ప విరామం ఇస్తారు. మళ్లీ ఈనెల 13 నుంచి 28 వరకు సీఎం కేసీఆర్ మలివిడత ప్రచారం మొదలు పెట్టనున్నారు. రెండో విడత ప్రచారంలో భాగంగా సీఎం కేసీఆర్ 54 సభల్లో ప్రసంగించనున్నారు. 25న గ్రేటర్ మొత్తానికి కలిపి ఒకే ఒక సభ ఉండనుంది. 13 నుంచి నాన్ స్టాప్ ప్రచారంతో గులాబీ దళపతి.. దూసుకెళ్లనున్నారు.

## హనుమంతుడు అందరి వాడే ..

### నాజీవిత చరిత్ర పుస్తకం విడుదల చేస్తా



**ఇయ్యాళ్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 4:** హనుమంతుడు అందరి వాడే పేరుతో నా జీవిత చరిత్ర పుస్తకం విడుదల చేస్తానని వి.హనుమంతరావు ప్రకటించారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.."50 ఏండ్ల నా అనుభవంలో విద్యార్థి, యూత్ కాంగ్రెస్, పీసీసీ అధ్యక్షులుగా, కేంద్ర , రాష్ట్ర మంత్రిగా అనుభవాన్ని అంతా పుస్తకంగా రాస్తాను. వచ్చే తరం వారికి తెలియాలని ఈ బుక్ రాస్తున్నా. నాకు ముఖ్యమంత్రి అవకాశం వచ్చింది. కానీ కొన్ని శక్తుల వల్ల పోయింది.నాతో కేసీఆర్, చంద్రబాబు పని చేశారని అనుభవాలు వచ్చే తరానికి తెలియాలి. సంజయ్ గాంధీ ఆలోచనతో ఓల్డ్ సిటీలో 50 రోజులు తిరిగాను. రాజీవ్‌గాంధీ నన్ను పీసీసీ అధ్యక్షుడుని చేశారు. నేను సహాయం చేసిన వారిపై కూడా పుస్తకంలో రాశాను. రాజకీయంగా ఎదుగుదలలో నష్టాన్ని కూడా ఆ పుస్తకంలో రాస్తాను. డిసెంబర్ 7వ తేదీన ఇందిరపార్క్ దగ్గర వెంకటరామిరెడ్డి హాల్లో పుస్తక ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు.

## కోనాయిపల్లి వెంకన్న సన్నిధిలో నామినేషన్ పత్రాలకు పూజలు చేసిన సీఎం కేసీఆర్


**సెంటిమెంట్ రిపీట్..**

**ఇయ్యాళ్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 4:** సిద్దిపేట జిల్లా కోనాయిపల్లిలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో సీఎం కేసీఆర్ నామినేషన్ పత్రాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఎన్నికల్లో పోటీ చేసే ముందు సీఎం కేసీఆర్.. ఈ ఆలయంలో నామినేషన్ పత్రాలకు పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఆలయానికి వచ్చిన సీఎం కేసీఆర్‌కు ఆలయ అర్చకులు సంప్రదాయ స్వాగతం పలికారు. గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసిన కేసీఆర్.. అనంతరం పూజలు చేశారు. అలయ అర్చకులు కేసీఆర్‌కు ఆశీర్వచనం అందించారు. అనంతరం నామినేషన్ పత్రాలపై కేసీఆర్ సంతకాలు చేశారు.



ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

## ఎస్సీ వర్గీకరణపై ప్రధాని మోడీ ప్రకటన?.. మరోసారి వర్గీకరణపై చర్చ



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 4:** తెలంగాణలో కాంగ్రెస్ ఎట్టి పరిస్థితుల్లో అధికారానికి రాకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తూనే తన పునాదిని బలోపేతం చేసుకునే పనిలో బీజేపీ ఉన్నది. తెలంగాణలో బలాన్ని పెంచుకునే వ్యూహంలో భాగంగా పలు సముదాయాలను తమ వైపు తిప్పుకుంటున్నది. ఇందులో భాగంగానే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వయంగా వారితో ఇంటరాక్ట్ అయ్యే.. వారికి భరోసా లేదా కీలక ప్రకటనలు చేయనున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణలో 7వ తేదీ, 11వ తేదీ పర్యటనలపై ఆసక్తి నెలకొంది. ఈ నెల 7వ తేదీన సాయంత్రం 4 గంటలకు ఎల్బీ స్టేడియంలో బీసీల ఆత్మగౌరవ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వయంగా హాజరు కాబోతున్నారు. ఆయన స్వయంగా బీసీ కావడం గమనార్హం. బీసీల సభలో ఆ సముదాయానికి భరోసా ఇవ్వనున్నారు. ఇప్పటికే బీజేపీ తెలంగాణలో బీసీ సీఎం, బీసీ సబ్ ప్లాన్ హామీలను ఇచ్చింది. ఇదిలా ఉండగా 11వ తేదీన పరేడ్ గ్రౌండ్స్‌లో ఎస్సీలు నిర్వహించే సభలోనూ ప్రధాని మోడీ హాజరుకాబోతున్నారు. ఈ సభలో వర్గీకరణపై ప్రధాని మోడీ ఏ ప్రకటన చేస్తారా? అనే ఆసక్తి నెలకొని ఉన్నది. ఇది వరకే ఎస్సీ వర్గీకరణ కోసం ఎంఆర్పీఎస్ కార్యచరణ మొదలు పెట్టింది. మంద కృష్ణ మాదిగా స్వయంగా ప్రధాని మోడీని కలిశారని, ఆయన పిలుపు మేరకు 11న హైదరాబాద్‌లో ఎస్సీల సభలో మోడీ పాల్గొంటారనీ స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణను దళిత మేధావులూ చర్చించారు. సమర్థించారు.



# తెలంగాణలో ఎన్నికల సందడి..

### రేవంత్ రెడ్డి, మైనంపల్లి హన్మంతరావులపై

## మంత్రి మల్లారెడ్డి తీవ్ర విమర్శలు



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 4:** టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కలలు కంటున్నారని, కానీ ఎవరిని గెలిపించాలో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసునని మంత్రి మల్లారెడ్డి అన్నారు. శనివారం ఆయన సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ... లోక్ సభ సభ్యుడిగా మల్కాజిగిరి నియోజకవర్గానికి టీపీసీసీ అధినేత ఏం చేశారు? అని ప్రశ్నించారు. కనీసం ఒక్కపైసా ఖర్చు పెట్టలేదన్నారు. అలాంటి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రాన్ని ఏం ఉద్ధరిస్తాడు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు పగటి కలలు కంటూ అప్పుడే మంత్రి పదవులు పంచుకుంటున్నారని ఎద్దేవా చేశారు. మైనంపల్లి హన్మంతరావు ఓ రౌడీ అని విమర్శించారు. బీఆర్ఎస్ నుంచి గెంటేస్తే కాంగ్రెస్‌లోకి వెళ్లి పోటీ చేస్తున్నాడని విమర్శించారు. కాంగ్రెస్‌లోకి వెళ్లాక ఆయన పిచ్చోడు అయ్యాడన్నారు. మైనంపల్లి మళ్లీ గెలిచేది లేదు.. ఆయన చేసేది లేదన్నారు. దేశానికి అన్నంపెట్టే స్థాయికి తెలంగాణ ఇప్పుడు ఎదిగిందన్నారు. బస్తీ దవాఖానాలతో అందరికీ వైద్యం అందుతోందన్నారు. ప్రయివేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందాయన్నారు. ఐటీ రంగం కూడా ఎన్నో రకాలుగా అభివృద్ధి చెందిందన్నారు. కాంగ్రెస్ అంటే స్కాం.. కేసీఆర్ అంటే అభివృద్ధి అన్నారు. కాంగ్రెస్ ఎప్పుడూ మాయమాటలు చెబుతుందని, వారి పాలనలో కరెంట్ కోతలతో పరిశ్రమలు మూతబడ్డాయన్నారు.

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 4:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాష్ట్ర వ్యాప్తంగా నామినేషన్ల సందడి కనిపిస్తోంది. రెండో రోజు కూడా రాష్ట్రవ్యాప్తంగా పలువురు అభ్యర్థులు రిటర్నింగ్ అధికారులకు తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ప్రధాన పార్టీల్లో టికెట్ ఖరారైన అభ్యర్థులతో పాటు ఆశావహులు, స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు వేస్తున్నారు. తొలిరోజు 94 నామినేషన్లు నమోదు కాగా.. శనివారం పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలయ్యాయి. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో స్పీకరం పోచారం శ్రీనివాస్‌రెడ్డి నామినేషన్ వేశారు. 1994 నుంచి వస్తున్న ఆనవాయితీ ప్రకారం తన పాత అంబాసిడర్ కారులో వెళ్లి.. బాన్సువాడ ఎమ్మార్వో ఆఫీసులో నామినేషన్ వేశారు. నామినేషన్‌కి బయలుదేరే ముందు ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. 1994 నుంచి ఇప్పటి వరకూ 8 సార్లు పోటీ చేసి 7 సార్లు గెలిచిన పోచారం.. ఈ సారి కూడా గెలుపు తనదే అని ధీమా వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్‌కి చాలా స్థానాల్లో పోటీనే లేదని సర్వేలు చెబుతున్నాయి.. కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయమని పోచారం శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా పాలేరులో కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నామినేషన్ వేశారు. పొంగులేటి తరపున ఆయన సోదరుడు సోదరుడు ప్రసాద్ రెడ్డి.. నామినేషన్ పత్రాలను అధికారులకు సమర్పించారు. మంథని కాంగ్రెస్ అభ్యర్థిగా దుద్దిళ్ల శ్రీధర్ బాబు నామినేషన్ దాఖలు చేశారు. మంథని మండలం కన్నాల గ్రామంలోని ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంతో పాటు పట్టణంలోని మహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నామినేషన్ వేశారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని శ్రీధర్‌బాబు విజ్ఞప్తి చేశారు. వికారాబాద్ జిల్లా తాండూరులో కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. తాండూరు ఆర్డీవో కార్యాలయంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ సమర్పించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏ.చంద్రశేఖర్ రావు.. నామినేషన్ దాఖలు చేశారు. జగిత్యాల జిల్లా ధర్మపురి కాంగ్రెస్ అభ్యర్థిగా అడ్లూరి లక్ష్మణ్ నామినేషన్ వేశారు గోషామహల్ బీజేపీ అభ్యర్థిగా ఎమ్మెల్యే రాజాసింగ్ నామినేషన్ దాఖలు చేశారు.

### రెండో రోజు నామినేషన్లు దాఖలు చేసిన కీలక నేతలు వీరే..




## 7వ తేదీన బీసీల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి: లక్ష్మణ్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 4: ఈ నెల 7వ తేదీన ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న బీసీల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఈ సభకు ప్రధాని నరేంద్రమోదీ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు చెప్పారు. తెలంగాణలో తమ పార్టీ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రిగా చేస్తామని ఇటీవల కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారని, ఈ నేపథ్యంలో ఇది ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపే సభ అన్నారు. బీసీని ముఖ్యమంత్రి చేస్తామని అమిత్ షా ప్రకటించడాన్ని కాంగ్రెస్, బీఆర్ఎస్ జీర్ణించుకోలేకపోతున్నాయన్నారు. అందుకే బీసీలు ముఖ్యమంత్రి అయ్యేది లేదు.. బీజేపీ అధికారంలోకి వచ్చేది లేదని రాహుల్ గాంధీ అవహేళన చేశారని మండిపడ్డారు. ఈ సభను విజయవంతం చేసి బీసీల పట్ల చిన్నచూపు కలిగిన కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి గుణపాఠం చెప్పాలన్నారు. పెద్ద ఎత్తున ఈ సభకు తరలి రావాలన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించే దమ్ము ఉందా? అని నిలదీశారు. రాష్ట్రంలో ఐదు లక్షల మందికి పైగా బీసీలు ఉద్యోగ, ఉపాధి లేకుండా ఉన్నారని వాపోయారు.

### సభకు ప్రధాని నరేంద్రమోదీ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు వెల్లడి



## మేడిగడ్డపై డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికపై నీటిపారుదల శాఖ సమీక్ష



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 4:** మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్ కుంగుబాటును పరిశీలించిన అనంతరం జాతీయ అథారిటీ ఇచ్చిన నివేదికపై నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ కుమార్ సమీక్ష నిర్వహించారు. మేడిగడ్డ బ్యారేజీకి సంబంధించి డ్యామ్ సేఫ్టీ అథారిటీ లేవనెత్తిన అంశాలపై తగిన వివరాలతో సమాధానం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈఎన్సీలు, ఇంజినీర్లతో ఆయన సమావేశమై, ఎన్ఎస్డీ నివేదికలో లేవనెత్తిన అంశాలపై వివరంగా చర్చించారు. నివేదికలో పేర్కొన్న అంశాలు, ఆరోపణలకు తగిన వివరాలతో సమాధానాలు ఇవ్వాలని నిర్ణయించారు.

## ఉమ్మడి మేనిఫెస్టో కోసం 'షణ్ముఖ వ్యూహం'...

- 6 అంశాలను ప్రతిపాదించిన పవన్
- హైదరాబాదులో చంద్రబాబు నివాసానికి వెళ్లిన పవన్
- దాదాపు రెండున్నర గంటల పాటు సమావేశం
- ఉమ్మడి మేనిఫెస్టో రూపకల్పనపై ప్రధానంగా చర్చ



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 4:** జనసేనాని పవన్ కల్యాణ్ ఇవాళ హైదరాబాదులో టీడీపీ అధినేత చంద్రబాబును కలిసిన సంగతి తెలిసిందే. జూబ్లీహిల్స్ లోని చంద్రబాబు నివాసానికి వెళ్లిన పవన్... చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై పరామర్శించి, ఆపై చర్చలు జరిపారు. ఈ సమావేశం రెండున్నర గంటలపాటు జరిగింది. పొత్తు నేపథ్యంలో ఉమ్మడి మేనిఫెస్టో కోసం షణ్ముఖ వ్యూహం పేరుతో పవన్ 6 అంశాలను ప్రతిపాదించారు.



## కేసీఆర్, హరీశ్ రావులను వెంటనే పదవుల నుంచి తొలగించి, అరెస్ట్ చేయాలి: రేవంత్‌రెడ్డి

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 4:** కాళేశ్వరం ప్రాజెక్టుకు మొత్తానికి తానే కర్త, కర్మ, క్రియ అని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారని, తానే ఆలోచన చేసి రక్తం ధారపోసి కాళేశ్వరం కట్టినట్లు చెప్పారని, ఇప్పుడు పిల్లర్ కుంగిపోగానే సాంకేతిక నిపుణుల మీదకు తోసేసే పనిలో ఉన్నారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విమర్శించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాళేశ్వరం ప్రాజెక్టుతో కేసీఆర్ అవినీతి బయటపడిందన్నారు. రీడిజైన్ పేరుతో భారీ దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. దీంతో కేసీఆర్ ఆర్థిక ఉగ్రవాది అని తేలిందని, ఆర్థిక నేరం కింద ఆయనను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. డిజైన్ అనుకున్నదొకటి... చేసింది మరొకటి అన్నారు. మేడిగడ్డ డొల్లతనం కేంద్ర బృందం బయటపెట్టిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఆయనపై చర్యలు తీసుకోవాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.38,500 కోట్లు కాగా, దానిని లక్షా యాభై వేల కోట్ల రూపాయలకు పెంచారన్నారు. ఇప్పటికీ యాభై శాతానికి పైగా పనులు పూర్తి కాలేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కూడా కేసీఆర్‌ను కాపాడే ప్రయత్నం చేస్తోందన్నారు. ఇతర రాష్ట్రాల అధికారులతో కమిటీ వేసి ప్రాజెక్టు మొత్తాన్ని పరిశీలించాలన్నారు. 2014 నుంచి 2023 వరకు ఈ ప్రాజెక్టు వెనుక కేసీఆర్, హరీశ్ రావు ఉన్నారని, వారిద్దర్నీ వెంటనే పదవుల నుంచి తొలగించాలన్నారు.

## కామారెడ్డిలో కేసీఆర్‌పై రేవంత్ పోటీ కన్ఫర్మ్..

### క్లారిటీ ఇచ్చిన థాక్రే, షబ్బీర్ అలీ పరిస్థితేంటీ..?



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 4:** తెలంగాణ ముఖ్యమంత్రి , బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఇరుకున పెట్టేందుకు కాంగ్రెస్ అస్త్రశస్త్రాలు సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో కామారెడ్డిలో ఆయనపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పోటీ చేయనున్నారు. ఇప్పటి వరకు జరుగుతున్న ప్రచారానికి తెరదించేలా నిజామాబాద్ జిల్లా నేతలకు క్లారిటీ ఇచ్చారు తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మాణిక్యం థాక్రే. శనివారం గాంధీభవన్‌లో నిజామాబాద్ కాంగ్రెస్ నేతలతో సమావేశమైన ఆయన ఈ మేరకు వెల్లడించారు. నిజామాబాద్ అర్బన్‌లో పోటీకి సిద్ధంగా వుండాలని సీనియర్ నేత షబ్బీర్ అలీకి థాక్రే తెలిపారు. రేవంత్ రెడ్డి రెండు చోట్లా పోటీ చేయడం ఖరారైన నేపథ్యంలో రాజకీయాలు రసవత్తరంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నెల 6న కొడంగల్‌లో, ఈ నెల 8న కామారెడ్డిలో రేవంత్ రెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నారు. తెలంగాణ రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలైన భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్), కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధికార పీఠం దక్కించుకోవడానికి తమ వద్దవున్న అన్ని అస్త్రాలను బయటకు తీస్తున్నాయి. ఓటర్లను తమవైపునకు తిప్పుకోవడానికి తమ ముందున్న అన్ని వనరులను ఉపయోగించుకుంటున్నాయి. గత నెల వరకు కూడా రాష్ట్రంలో త్రిముఖ పోరు తప్పదని ఎక్కువ మంది రాజకీయ విశ్లేషకులు, పలు అధ్యయనాలు అంచనా వేశాయి.

## అసెంబ్లీ ఎన్నికలు.. 25 మందితో బీఎస్పీ మూడో జాబితా




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 4:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు.. 25 మందితో బీఎస్పీ మూడో జాబితా, మహేశ్వరం నుంచి కొత్త మనోహర్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బీఎస్పీ కూడా తీవ్రంగానే కృషి చేస్తోంది. మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో వినూత్నంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టి.. ప్రజల్లోకి వెళ్తోంది. తాజాగా శనివారం బీఎస్పీ మూడో జాబితాను విడుదల చేసింది. 25 మందితో కూడిన జాబితాను ప్రకటించింది. దీంతో కలిపి మొత్తంగా మూడు విడతల్లో కలిపి 87 మందిని ప్రకటించినట్లయ్యింది. ఇందులో 32 మంది ఎస్సీలకు, 33 మంది బీసీలకు, 13 మంది ఎస్టీలకు, నలుగురు జనరల్, ఐదుగురు మైనార్టీలకు సీట్లను కేటాయించింది. ఇకపోతే.. కాంగ్రెస్‌లో కీలక నేతగా వున్న కొత్త మనోహర్ రెడ్డి.. ఇటీవల బీఎస్పీలో చేరిన సంగతి తెలిసిందే. దీంతో ఆయనకు మహేశ్వరం టికెట్‌ను పార్టీ కేటాయించింది.

## ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కవిత నెంబర్ త్వరలోనే వస్తుంది: కేంద్ర మంత్రి

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 4:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బీజేపీ తరపున ప్రచారం చేసేందుకు వచ్చిన కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ కేసీఆర్ కుటుంబంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ సెంటిమెంట్‌తో పెట్టిన టీఆర్ఎస్ పార్టీ పేరును పదేళ్లకే బీఆర్ఎస్ అని మార్చేసి.. జాతీయ స్థాయిలో రాజకీయాలు చేయాలని కేసీఆర్ కలలు కన్నారని.. కానీ ఆయన కూతురు కల్వకుంట్ల కవిత ఢిల్లీ లిక్కర్ స్కాం చేసి దేశం మొత్తం ఫేమస్ అయ్యారంటూ అనురాగ్ ఠాకూర్ ఎద్దేవా చేశారు. అవినీతి చేసిన వారు ఎవ్వరూ తప్పించుకోలేరని.. ప్రతి ఒక్కరి నెంబర్ వస్తుందని.. వాళ్లు కూడా జైలుకు వెళ్లక తప్పదంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. అయితే.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కవిత పేరు ఉందని.. ఆమె నెంబర్ కూడా త్వరలోనే వస్తుందని చెప్పుకొచ్చారు. తెలంగాణలో ఎంత తిన్నా సరిపోలేదని కేసీఆర్.. తన కూతురిని ఢిల్లీకి పంపి లిక్కర్ స్కాం చేపించారంటూ విమర్శలు గుప్పించారు. లిక్కర్ స్కాం కేసులో ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి ఇప్పటికే జైల్లో ఉన్నారని.. సీఎం అరవింద్ కేజ్రివాల్‌కు కూడా నోటీసులు అందాయని వివరించారు అనురాగ్ ఠాకూర్.




## బీఎస్పీ మూడో జాబితా .. అభ్యర్థుల వీరే

మహేశ్వరం - కొత్త మనోహర్ రెడ్డి
చెన్నూర్ (ఎస్సీ) - డాక్టర్ దాసారపు శ్రీనివాస్
అదిలాబాద్ - ఉయక ఇందిర
ఆర్మూర్ - గండిగోట రాజన్న
నిజామాబాద్ రూరల్ - మటమాల శంకర్
బాల్కొండ - పల్లికొండ నర్సయ్య
కరీంనగర్ - నల్లాల శ్రీనివాస్
హుస్నాబాద్ - పెద్దోళ్ల శ్రీనివాస్ యాదవ్
నర్సాపూర్ - కుతాడి నర్సింహులు
సంగారెడ్డి - పల్పనూరి శేఖర్
మేడ్చల్ - మల్లెపోగు విజయరాజు
కుత్బుల్లాపూర్ - మహ్మద్ ఇఖ్రామ్ అహ్మద్
ఎల్బీ నగర్ - గవ్వసాయి రామకృష్ణ ముదిరాజు
రాజేంద్రనగర్ - రాచమల్లు జయసింహ (రివైజ్డ్)
అంబర్ పేట - ప్రొ.అన్వర్ ఖాన్ (రివైజ్డ్)
కార్వాన్ - ఆలేపు అంజయ్య
గోషామహల్ - మహ్మద్ కైరుద్దీన్ అహ్మద్
నారాయణపేట - బొడిగెల శ్రీనివాస్
జడ్చర్ల - శివ పుల్కుందఖర్
అలంపూర్(ఎస్సీ) - మాకుల చెన్నకేశవరావు
పరకాల - ఆముదాలపల్లి నరేశ్ గౌడ్
భూపాలపల్లి - గజ్జి జితేందర్ యాదవ్
ఖమ్మం - అయితగాని శ్రీనివాస గౌడ్
సత్తుపల్లి(ఎస్సీ) - నీలం వెంకటేశ్వరరావు
నారాయణఖేడ్ - మహ్మద్ అలావుద్దీన్ పటేల్

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

# ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ నేతను చంపేసిన మావోయిస్టులు..


**రాయ్‌పూర్:** ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులతో సమస్యాత్మక ప్రాంతాలుగా ఉన్నందునే అసెంబ్లీ ఎన్నికలను రెండు విడుతలుగా నిర్వహిస్తున్నారు. తొలి విడత 7వ తేదీన పోలింగ్ జరగనుంది. ఈ పోలింగ్‌కు మూడు రోజుల ముందే మావోయిస్టులు ఓ బీజేపీ నేతను చంపేశారు. బీజేపీ నారాయణ్ పూర్ జిల్లా యూనిట్ ఉపాధ్యక్షుడు రతన్ దూబే క్యాంపెయిన్ చేస్తుండగా మావోయిస్టులు గొడ్డలితో నరికి చంపేశారు. జిల్లాలోని కౌశల్నార్ ఏరియాలో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. రతన్ దూబే కౌశల్నార్ మార్కెట్ ఏరియాలో క్యాంపెయినింగ్ కోసం వెళ్లారు. అక్కడే మావోయిస్టులు గొడ్డలితో నరికి చంపేశారు. ఇటీవలే మావోయిస్టులు ఓ ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఎన్నికల్లో పాల్గొనరాదని వారు ఓ వార్నింగ్ ఇచ్చారు. ఓ పోలీసు బృందం స్పాట్‌కు చేరుకున్నట్టు సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. ఈ హత్యను తాము దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. నవంబర్ 7వ, 17వ తేదీల్లో ఛత్తీస్‌గఢ్‌లో రెండు విడుతలుగా పోలింగ్ జరుగుతున్నది. నారాయణ్ పూర్‌లో నవంబర్ 7వ తేదీనే పోలింగ్ జరగనుంది. సరిగ్గా పోలింగ్‌కు మూడు రోజుల ముందే మావోయిస్టులు ఈ హత్య చేయడం గమనార్హం.





### చెరువు క్లీన్ చేస్తోన్న వాలెంటీర్లు..

## అందులో దొరికిన సూట్‌కేసు.. తెరిచి చూడగా దెబ్బకు షాక్..!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 4:** అమెరికాలో హాలోవీన్ సందడి నెలకొంది. ఈ క్రమంలో కొందరు వాలంటీర్లు హాలోవీన్ రోజున సరస్సును శుభ్రం చేసే కార్యక్రమం చేపట్టారు. శుభ్రం చేస్తుండగా.. ఒక సూట్ కేస్ కంటపడింది.. దాన్ని తెరిచి చూడగా దుర్వాసన వచ్చింది. ఏంటోనని పరిశీలించగా.. మృతదేహం బయటపడింది.. ఎవరో చంపి మృతదేహాన్ని సూట్‌కేసులో పార్సిల్ చేసి.. సరస్సులో పడేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన అమెరికాలోని కాలిఫోర్నియాలో చోటుచేసుకుంది. హాలోవీన్ రోజున కాలిఫోర్నియాలోని ఓక్‌లాండ్‌లోని ఒక సరస్సును శుభ్రపరిచే సమయంలో సూట్‌కేస్‌లో హత్యకు గురైన వ్యక్తి మృతదేహం కనుగొన్నట్లు కాలిఫోర్నియా పోలీసులు తెలిపారు. న్యూయార్క్ పోస్ట్ ప్రకారం.. వాలంటీర్లు మంగళవారం ఉదయం లేక్ మెరిట్‌ను శుభ్రం చేస్తుండగా, దాని అంచున తేలియాడుతున్న సూట్‌కేస్‌ను గుర్తించారు. ఆ తర్వాత వలను ఉపయోగించి.. బయటకు తీశారు. చివరకు సూట్‌కేస్‌లో మృతదేహం కనిపించడంతో షాక్‌కు గురయ్యారు.ఆ వ్యక్తి తన 30 ఏళ్ల వయస్సులో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సూట్‌కేస్‌ను తెరిచి చూడగానే ముందు దుర్వాసన వచ్చిందని.. కుళ్లిపోయిన స్థితిలో ఉన్నట్లు వాలంటీర్లు తెలిపారు. సూట్‌కేస్‌ను కనుగొన్న లేక్ మెరిట్ ఇన్‌స్టిట్యూట్‌లోని వాలంటీర్లలో కెవిన్ షోమో మాట్లాడుతూ.. సూట్ కేసులో ఉన్న మృతదేహాన్ని చూసి ఆశ్చర్యపోయానని.. ఇలాంటి ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ముందుగా నెట్ స్తంభాలను ఉపయోగించి దానిని తమ వైపుకు లాగామని.. పట్టుకుంటే చాలా బరువుగా ఉందని మేము గ్రహించామని.. తెరచి చూడగానే మృతదేహం బయటపడ్డట్లు తెలిపారు.

## గతానికి భిన్నంగా ఇజ్రాయెల్ వ్యవహారం.. రష్యాకు చెప్పకుండా సిరియాపై దాడులు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 4:** అక్టోబర్ 7న హమాస్ అనూహ్య దాడి నేపథ్యంలో గాజాపై విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్, గతానికి భిన్నంగా వ్యవహరిస్తున్నది. రష్యాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సిరియాపై కూడా దాడులు చేస్తున్నది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్, రష్యా మధ్య సంబంధాలు దెబ్బతిన్నట్లు తెలుస్తున్నది. దశాబ్దాలుగా ప్రపంచ యుద్ధ భూమిగా సిరియా మారింది. ఇజ్రాయెల్ ఆక్రమించిన సిరియాలోని గోలన్ హైట్స్ వద్ద ఇస్లామిక్ ఉగ్రవాదులను ఎదుర్కొనేందుకు సుమారు వెయ్యి మంది సైనికులను అమెరికా మోహరించింది. సిరియా ఉత్తరాన పట్టున్న కుర్దిష్ గ్రూపులతో టర్కీ పోరాడుతున్నది.కాగా, సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అస్సాద్ అధికారంలో ఉండటానికి ఇరాన్, రష్యా సహకరిస్తున్నాయి. దీంతో ఇరాన్ మద్దతున్న హిజ్బుల్ ఫైటర్స్‌తోపాటు రష్యా ఏర్పాటు చేసిన ఎయిర్‌బేస్ వద్ద ఆ దేశ సైనికులు సిరియాలో ఉన్నారు. దీంతో సిరియాలోని ఉగ్రవాద సంస్థలపై దాడులకు ముందు ఆ విషయాన్ని ముందుగా రష్యాకు ఇజ్రాయెల్ చెప్పేది.అయితే ఇటీవల రష్యాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే సిరియాపై ఇజ్రాయెల్ దాడులు చేసింది. సిరియాలోని డమాస్కస్, అలెప్పోలో విమానాశ్రయాలపై కూడా బాంబులు వేసింది. దీంతో ఆ రెండు ఎయిర్‌పోర్టుల్లో పౌర విమాన సేవలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో హ్మీమిమ్‌లోని తమ ఎయిర్‌బేస్‌లో పౌర విమానాలు దిగేందుకు రష్యా అనుమతించింది.



## మహాదేవ్ పేరునూ కాంగ్రెస్ వదిలిపెట్టలేదు.. బెట్టింగ్ యాప్ కుంభకోణంపై ప్రధాని మోదీ ధ్వజం



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 4:** అవినీతి సొమ్ముతో తన ఖజానాను నింపుకోవడానికే కాంగ్రెస్ ప్రాధాన్యం ఇస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా దుర్గ్‌లో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్న మోదీ.. ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్?పై ఎదురుదాడి చేశారు. మహాదేవ్ బెట్టింగ్ యాప్ కుంభకోణం వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేశ్ బఘేల్‌పై ఎదురుదాడి చేశారు ప్రధానమంత్రి నరేంద్రమోదీ. నిందితులతో ఉన్న సంబంధం ఏమిటో బఘేల్ చెప్పాలని ప్రధాని డిమాండ్ చేశారు. దుర్గ్ జిల్లా కేంద్రంలో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న ప్రధాని మోదీ.. ప్రజలను దోచుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క అవకాశాన్ని వదిలిపెట్టడం లేదన్నారు. కాంగ్రెస్ నేతలు చివరికీ దేవుళ్లను కూడా వదలడం లేదంటూ పరోక్షంగా మహాదేవ్ బెట్టింగ్ యాప్ కుంభకోణం వ్యవహారాన్ని ప్రస్తావించారు.

# నేపాల్ లో భారీ భూకంపం


### 128 మంది మృతి.. వందలాది మందికి గాయాలు...



**నేపాల్ :** ప్రకృతి పగ పట్టింది. మానవ తప్పిదాలకు ప్రకృతి వైపరీత్యాల రూపంలో శిక్షిస్తోంది. అలాంటి విషాద ఘటన నేపాల్ లో శుక్రవారం రాత్రి సంభవించింది. 6.4 తీవ్రతతో ఏర్పడిన భూకంపం 128 మంది ప్రాణాలను బలి తీసుకుంది. వందలాది మందిని క్షతగాత్రులుగా మిగిల్చింది. మరింత మంది ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. నేపాల్ లోని వాయువ్య జిల్లాలోని పలు ప్రాంతాల్లో భూకంపం సంభవించినట్లుగా స్థానిక అధికారులు వివరాలు చెబుతున్నారు. శుక్రవారం రాత్రి 11:00 దాటిన తర్వాత ఈ భూకంపం సంభవించడంతో అనేక ప్రాంతాలకు కమ్యూనికేషన్ తెగిపోయింది. ఈ కారణం వల్లనే మొదట యుఎస్ జియోలాజికల్ సర్వే భూకంప తీవ్రతను 5.6 గా తెలిపింది. అర్ధరాత్రి కావడంతో మొదట ప్రమాద తీవ్రత అంతగా తెలియరాలేదు. భూకంప కేంద్రం 11 మైళ్ల లోతులో ఉన్నట్లుగా గుర్తించింది. నేపాల్ లో సంభవించిన ఈ భూకంపా తీవ్రతకు భారత్లోని అనేక ప్రాంతాలు కంపించాయి. నేపాలకు 800 కిలోమీటర్ల దూరంలో ఉన్న భారత రాజధాని ఢిల్లీతో పాటు యూపీ, బీహార్ లోని అనేక ప్రాంతాల్లో భూ ప్రకంపనలు వచ్చాయి. ఇప్పటికే వాయు కాలుష్యంతో సతమతమవుతున్న ఢిల్లీ వాసులు.. ఒక్కసారిగా భూమి కదులుతుండడంతో భయభ్రాంతులకు గురై ఇళ్లలో నుంచి బయటికి పరుగులు తీశారు. చాలాసేపటి వరకు రోడ్ల మీదే ఉండిపోయారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. నేపాల్ దేశ రాజధాని కాట్మండుకు 400 కిలోమీటర్ల దూరంలో ఉన్న జాజర్ కోట్ లో భూకంప కేంద్రం ఉన్నట్లుగా గుర్తించారు. ఈ మేరకు నేపాల్ జాతీయ భూకంప పర్యవేక్షణ పరిశోధన కేంద్రం తెలిపింది. ఈ భూకంప తీవ్రతతో నేపాల్ లో భారీ స్థాయిలో నష్టం జరిగింది. రుకమ్ జిల్లాలో ఇల్లు కూలిపోయాయి. ఈ ఒక్క జిల్లాలోని 35 మంది మృత్యువాత పడ్డారు. జజర్ కోట్ లో 34 మంది మరణించినట్లుగా సమాచారం. అర్ధరాత్రి కావడం, కమ్యూనికేషన్ కట్ అవ్వడం, కొండ చర్యలు విరిగిపడడం.. లాంటి కారణాలతో సహాయక చర్యలు కష్టంగా మారాయి. నేపాల్ ప్రధాని పుష్పకమల్ మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. అయితే, భూకంపం సంభవించే సమయానికి ఇంకా ప్రజలందరూ నిద్రకు ఉపక్రమించకపోవడంతో భారీ ప్రాణ నష్టం తగ్గిందని తెలుస్తోంది. నేపాల్ లో 2017 లో వచ్చిన భూకంపం 9,000 మందిని బలి తీసుకుంది. ఆ సమయంలో 7.8 తీవ్రతతో భూకంపం సంభవించింది.

## పూర్తి మెలకువగా ఉన్న వ్యక్తికి బ్రెయిన్ సర్జరీ..

### ట్యూమర్ ఆపరేషన్ చేస్తుంటే పియానోపై హనుమాన్ చాలీసా



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 4:** మెలకువగా ఉన్న ఓ వ్యక్తికి వైద్యులు బ్రెయిన్ సర్జరీ చేసిన ఘటన భోపాల్‌లోని ఎయిమ్స్ ఆసుపత్రిలో చోటుచేసుకుంది. బ్రెయిన్ ట్యూమర్ సమస్యతో బాధపడుతున్న ఓ వ్యక్తికి డాక్టర్ బ్రెయిన్ సర్జరీ చేశారు. సర్జరీ సమయంలో రోగి పూర్తిగా మేల్కొనే ఉన్నాడు. ఆయన పియానో ??వాయిస్తూ హనుమాన్ చాలీసా ఆలపిస్తుండగా వైద్యులు సర్జరీ పూర్తి చేశారు. అతని మెదడులోని కణితిని తొలగించేందుకు వైద్యులు మేల్కొని ఉండగానే.. క్రానియోటమీని విజయవంతంగా నిర్వహించారు. శస్త్రచికిత్స సమయంలో అతడు న్యూస్ పేపర్ చదువుతున్నాడు. పియానో ??వాయించిన తర్వాత హనుమాన్ చాలీసా పఠించాడు. ఈ ఘటనకు సంబంధించిన మరింత సమాచారం ఇక్కడ తెలుసుకుందాం..బీహార్‌లోని బక్సర్‌కు చెందిన 28 ఏళ్ల యువకుడు తరచూ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. భోపాల్‌లోని ఎయిమ్స్ ఆస్పత్రి వైద్యులు పరిశీలించగా.. ఆ వ్యక్తికి బ్రెయిన్ ట్యూమర్ ఉన్నట్లు తేలింది. అతని వయసు చిన్నది కావడం, మెదడులోని కణితి సామీప్యతను పరిగణనలోకి తీసుకున్న వైద్యులు అతడు మేల్కొని ఉండగానే మెదడు శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు. శారీరక కదలికలను నియంత్రించే ప్రాంతంలో కణతి ఉండటంతో వైద్యులు ఇలాంటి కీలక నిర్ణయం తీసుకున్నారు. మోటార్ ఫంక్షన్ల బలహీనత ప్రమాదాన్ని తగ్గించడానికి రోగి మేల్కొని ఉండగానే, సర్జరీ చేయాలని భావించారు. అందుకు తగ్గట్టుగానే వైద్యుల బృందం ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించింది. ఈ సందర్భంలో వ్యక్తి పియానో ??వాయించాడు. హనుమాన్ చాలీసాను పఠించాడు. శస్త్రచికిత్స తర్వాత విశ్రాంతి తీసుకున్నాడు. ఆపరేషన్ సమయంలో అతడి ముఖంలో ఎలాంటి ఒత్తిడి కానీ, ఆందోళన కానీ కనిపించకపోవడం గమనార్హం.సర్జరీ వీడియోలలో అతడు ఆపరేషన్ టేబుల్‌పై పడుకుని ఉండగా, డాక్టర్స్ శస్త్రచికిత్స చేస్తున్నారు.. ఆ సమయంలో అతడు కీబోర్డ్ పియానో ??వాయించడం డాక్టర్ చూపించారు. సర్జన్ తెలిపిన వివరాల ప్రకారం శస్త్రచికిత్స సమయంలో అతడిపై ఎలాంటి ఒత్తిడి ఉండదని చెప్పారు.. ఎందుకంటే డాక్టర్ అనుక్షణం అతనితో మాట్లాడుతూ ఉంటారు.. కాబట్టి ఆ వ్యక్తి హాయిగా న్యూస్ పేపర్ చదువుతున్నాడు. పియానో ??వాయిస్తూ హనుమాన్ చాలీసా పఠించాడని చెప్పారు. అలా అతడి మెదడు నుంచి కణితిని తొలగించేంత వరకు ఆ వ్యక్తి పియానో ??వాయిస్తూనే ఉన్నాడని వైద్యులు తెలిపారు.

## అరె ఏంద్రాబై ఇది.. పాన్ మసాలాతో బ్రెడ్ ఆమ్లెట్..



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 4:** ఈమధ్య సామాజిక మాధ్యమాల ప్రభావం సమాజంలో అధికంగా ఉంది. వ్యక్తిగత ఫాలోయింగ్ నుంచి ఆన్లైన్ వ్యాపారంతో పాటూ వాటి ప్రమోషన్ వరకూ అన్నీ సోషల్ మీడియా వేదికల నుంచే జరుగుతున్నాయి. ముఖ్యంగా యువత ఎక్కువ వీటికి ఆకర్షితులవుతున్నారు. అందుకే ఈ మాధ్యమాలను ఉపయోగించుకుని కొందరు వింత ఫుడ్ రెసిపీలను వీడియోలు తీసి పోస్ట్ చేస్తున్నారు. తద్వారా మంచి ఆదాయాన్ని గణిస్తున్నారు. ఒకప్పుడు తన హొటల్ వివిధ ప్రాంతాలకు విస్తరించాలంటే తలప్రాణం తోకకు వచ్చేది. దీంతో పాటూ అధికంగా డబ్బులు ఖర్చు అయ్యేది. కానీ ఇప్పుడు అలా కాదు ఇలాంటి వంటకాన్ని అయినా వీడియో తీసి పోస్ట్ చేయడమే. ఇది పది మంది చూస్తే చాలు షేర్లమీద షేర్లు. దీంతో వైరల్గా మారిపోతుంది.ఇప్పుడు ఇలాంటి ఫుడ్ వైరల్గా మారింది. గుడ్డు తినేవారికి ఆమ్లెట్ ఒక తక్షణం లభించే ఆరోగ్యకరమైన ఆహారం. దీన్ని తయారు చేయడానికి ఎక్కువ శ్రమ అవసరం లేదు. ఉల్లిపాయ, టొమాటో, కొత్తిమీర, జీలకర్ర, ఉప్పు ఉంటే సరిపోతుంది. అయితే అందులో పాన్ మసాలా వేసి ఎవరైనా తినగలరా? అంటే కాస్త అనుమానం కలుగుతుంది. పాన్ మసాలా ఏంటి ఆమ్లెట్ పెద్దగా బాగుండదేమో అనే అనుమానం కలుగుతుంది. పైగా ఇలాంటి ప్రయోగం మీరు ఎప్పుడూ చేసి ఉండక పోవచ్చు. కానీ ఇటీవల ఒక ఆహార విక్రేత ట్యూబెరోస్‌తో ఆమ్లెట్ రెసిపీని తయారు చేయడం ఆసక్తిగా మారింది. ఆ వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.


## మాట నిలుపుకున్న ప్రధాని మోదీ... ఛత్తీస్ గఢ్ చిన్నారికి లేఖ



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 4: ప్రధాని నరేంద్ర మోదీ ఓ చిన్నారికి ఇచ్చిన మాటను నిలుపుకున్నారు. ఆ మేరకు ఆ బాలికకు లేఖ రాశారు. ఇటీవల మోదీ ఛత్తీస్ గఢ్ లో నిర్వహించిన ఎన్నికల సభలో పాల్గొన్నారు. కంకేర్ లో ఏర్పాటు చేసిన ఆ సభలో ఓ బాలిక మోదీ స్కెచ్ ను ప్రదర్శించింది. ఆ బాలిక పేరు ఆకాంక్ష ఠాకూర్. మోదీ ప్రసంగిస్తుండగా, ఆ అమ్మాయి చేతిలో స్కెచ్ తో కెమెరాల దృష్టిని ఆకర్షించింది. ప్రధాని మోదీ కూడా ఆ బాలికను గుర్తించి, ఆ అమ్మాయి అభిమానాన్ని వేదిక పై నుంచి ప్రత్యేకంగా ప్రస్తావించారు. వివరంగా లేఖ రాస్తానని చెప్పారు. మోదీ మాట ఇచ్చినట్టుగానే... ఆకాంక్ష ఠాకూర్ కు ప్రధానమంత్రి కార్యాలయం నుంచి లేఖ వచ్చింది. "ప్రియాతిప్రియమైన ఆకాంక్ష ఠాకూర్... కంకేర్ సభకు నువ్వు తీసుకొచ్చిన స్కెచ్ నాకు చాలా నచ్చింది. నీ అభిమానాన్ని తెలియజేసిన విధానానికి ధన్యవాదాలు. నీకు ఎల్లప్పుడూ అదృష్టం, ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను. మీరు భారతదేశపు ప్రియ పుత్రికలు. దేశానికి ఉజ్వల భవిష్యత్తు మీరే. మీ నుంచి నేను పొందుతున్న ఈ అభిమానం, అనుబంధం దేశ సేవ చేసేందుకు నాకు కొండంత బలాన్ని ఇస్తున్నాయి. భరతమాత ప్రియ పుత్రికల కోసం ఆరోగ్యదాయకమైన, సురక్షిత, సుసంపన్న భారత్ ను నిర్మించడమే మా లక్ష్యం. ను ఎప్పుడు ఛత్తీస్ గఢ్ వచ్చినా ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. మీ వంటి పుత్రికలు సంచలనాలు నమోదు చేస్తూ దేశ భవిష్యత్తుకు కొత్త దిశను అందిస్తున్నారు. కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగండి... మీ విజయసాధనతో మీ కుటుంబాలకు, దేశానికి, సమాజానికి అపారమైన కీర్తి ప్రతిష్ఠలు అందించండి. మీ దివ్యమైన భవిష్యత్తుకు శుభాకాంక్షలు" అంటూ ప్రధాని మోదీ తన లేఖలో పేర్కొన్నారు.

## కూలిన నేవీ హెలికాప్టర్ -రన్ వేపై నిల్చున్న అధికారి మృతి

### టేకాఫ్ అయిన కొద్దిసేపటికే క్రాష్?



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 4:** కేరళ కొచ్చిలో శిక్షణ హెలికాప్టర్ కూలి ఓ నేవీ అధికారి మరణించారు. శనివారం మధ్యాహ్నం ఐఎన్?ఎస్? గరుడ రన్?వేపై ఈ ప్రమాదం జరిగింది. చేతక్ హెలికాప్టర్? శిక్షణలో భాగంగా టేకాఫ్? అయిన కొద్దిసేపటికే విమానం కూలినట్లు నేవీ అధికారులు తెలిపారు. రన్?వే పై నిల్చున్న అధికారి మరణించగా.. హెలికాప్టర్?లోని ఇద్దరికి గాయాలయ్యాయి. ప్రస్తుతం క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కొచ్చిలోని ఐఎన్?ఎస్? గరుడ రన్?వేపై చేతక్? హెలికాప్టర్? ప్రమాదానికి గురైంది. నిర్వహణలో భాగంగా చేపట్టిన తనిఖీల్లో ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో ఒక గ్రౌండ్? అధికారి మరణించారు. దీనిపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించాం.దీనిపై సమాచారం అందుకున్న కొచ్చి పోలీసులు, నేవీ అధికారులు.. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. అయితే, ఈ హెలికాప్టర్ డీకమీషన్?కు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు దీనిపై సమగ్ర దర్యాప్తుకు ఆదేశించింది నేవీ. ప్రమాదానికి కారణం సాంకేతిక వైఫల్యమా? లేక వాతావరణ సమస్యా? అని దర్యాప్తు చేపట్టారు అధికారులు. ఈ చేతక్? హెలికాప్టర్?లో ఏడుగురు కూర్చునే అవకాశం ఉండగా.. ప్రమాద సమయంలో హెలికాప్టర్?లో ఇద్దరు ఉన్నారు.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

# తిరిగొచ్చిన లావణ్య, వరుణ్ తేజ్.. హైదరాబాద్ ఎయిర్ పోర్టులో నవదంపతులు!

**ఇటలీలో పెళ్లి వేడుకల తర్వాత హైదరాబాద్ కు తిరిగిరాక ● సోషల్ మీడియాలో వైరల్ గా మారిన వీడియో ● నేడు నగరంలో భారీ ఎత్తున రిసెప్షన్ వేడుక**

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 4:** ఇటలీలో ఘనంగా పెళ్లి చేసుకున్న లావణ్య త్రిపాఠి, వరుణ్ తేజ్ హైదరాబాద్ కు తిరిగొచ్చారు. శనివారం ఉదయం ఈ కొత్త జంట శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో దిగింది. భర్తతో కలిసి చిరునవ్వులు చిందిస్తూ లావణ్య ఎయిర్ పోర్ట్ లో సందడి చేసింది. ఈ నెల 1న ఇటలీలోని టస్కానీలో లావణ్య, వరుణ్ ల పెళ్లి అంగరంగ వైభవంగా జరిగిన విషయం తెలిసిందే. ఈ పెళ్లి వేడుకల్లో మెగా ఫ్యామిలీతో పాటు సమీప బంధుమిత్రులు, టాలీవుడ్ హీరోహీరోయిన్లు పాల్గొన్నారు. ఈ నెల 5న హైదరాబాద్ లో లావణ్య, వరుణ్ ల పెళ్లి రిసెప్షన్ జరగనుంది.దీంతో ఇటలీ నుంచి శనివారం ఉదయం ఈ నవదంపతులు హైదరాబాద్ కు చేరుకున్నారు. ఎయిర్ పోర్ట్ లో ఈ జంటను తమ కెమెరాల్లో బంధించేందుకు ఫోటోగ్రాఫర్లు పోటీపడ్డారు. తాజాగా ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. కాగా, వివాహం అతికొద్దిమంది సన్నిహితుల మధ్య జరగడంతో రిసెప్షన్ కు సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులను ఆహ్వానించినట్లు సమాచారం. భారీ ఎత్తున జరగనున్న ఈ రిసెప్షన్ వేడుక కోసం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయినట్లు తెలుస్తోంది.





### ట్రెడిషనల్ లుక్ లో హాట్ ఎక్స్ పోజింగ్..

# మతిపోగొట్టేలా ప్రియా వారియర్ పరువాల వరద



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 4:** ఓరు ఆధార్ లవ్ చిత్రంలోని వీడియో ఇంటర్ నెట్ లో ప్రియా వారియర్ సృష్టించిన సంచలనం గురించి తెలిసిందే. ఈ చిత్రం తర్వాత ప్రియా వారియర్ కి ఎలాంటి విజయాలు దక్కలేదు. కన్నుగీటిన వీడియోతో దేశం మొత్తం యువతని చిత్తు చేసింది ప్రియా వారియర్. ఆ వీడియోతో ఈ మలయాళీ పిల్ల ఓవర్ నైట్ లో క్రేజీ స్టార్ గా మారిపోయింది. కానీ ఆ క్రేజ్ ని నిలబెట్టుకునేందుకు ప్రియా వారియర్ ప్రస్తుతం కష్టపడుతోంది. ఓరు ఆధార్ లవ్ చిత్రంలోని వీడియో ఇంటర్ నెట్ లో ప్రియా వారియర్ సృష్టించిన సంచలనం గురించి తెలిసిందే. ఈ చిత్రం తర్వాత ప్రియా వారియర్ కి ఎలాంటి విజయాలు దక్కలేదు. మంచి సినిమా పడితే తనని తాను ప్రూవ్ చేసుకోవాలని ప్రయత్నిస్తోంది ప్రియా. సోషల్ మీడియాలో గ్లామర్ షో కూడా మొదలుపెట్టింది ప్రియా వారియర్. దీనితో తాను గ్లామర్ రోల్స్ కు చేస్తానని సంకేతాలు పంపుతోంది. తాజాగా ప్రియా వారియర్ మైండ్ బ్లోయింగ్ అనిపించేలా ట్రెడిషనల్ లుక్ లో అదరగొట్టింది. పట్టు లెహంగాలో ప్రియా వారియర్ ఇస్తున్న ఫోజులు చూపు తిప్పుకోలేని విధంగా ఉన్నాయి. హాట్ లిప్స్, మత్తు చూపులు ప్రియా వారియర్ అందాన్ని రెట్టింపు చేస్తున్నాయి.



# ఏమన్నా అందమా..

### అంతేసి కళ్ళతో మాయ చేస్తున్న అను ఇమ్మాన్యుయేల్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 4:** తాజాగా అను ఇమ్మాన్యుయేల్ నటించి క్రేజీ మూవీ జపాన్. కార్తీ సరసన ఈ చిత్రంలో అను హీరోయిన్ గ నటించింది. తెలుగులో నటించిన తొలి చిత్రంతోనే హిట్ అందుకున్న నటి అను ఇమ్మాన్యుయేల్. నానికి జోడిగా అను నటించిన మజ్ను చిత్ర విజయం సాధించింది. తొలి చిత్రమే విజయం సాధించడం, గ్లామ పరంగా యువతని ఆకర్షించడంతో అను ఇమ్మాన్యుయేల్ మరి అవకాశాలు అందుకుంది. గ్లామర్ పరంగా కుర్రాళ్లలో మంచి క్రే తెచ్చుకున్న నటి అను ఇమ్మాన్యుయేల్. నాజూకైన అందంతో సోషల్ మీడియాలో కుర్రాళ్లని కనువిందు చేస్తోంది.తాజాగా అను ఇమ్మాన్యుయేల్ నటించిన క్రేజీ మూవీ జపాన్. కార్తీ సరసన ఈ చిత్రంలో అను హీరోయిన్ గా నటించింది. రీసెంట్ గా ఈ చిత్ర ప్రీరిలీజ్ ఈవెంట్ జరిగింది. నవంబర్ 10న జపాన్ చిత్రం రిలీజ్ అవుతుండడంతో హైదరాబాద్ లో ప్రీ రిలీ వేడుక నిర్వహించారు. అను ఇమ్మాన్యుయేల్, కార్తీ పాటు చిత్ర యూనిట్ అంతా పాల్గొన్నారు. నేచురల్ స్టా నాని ప్రీ రిలీజ్ వేడుకకి చీఫ్ గెస్ట్ గా హాజరయ్యాడు. ప్రీ రిలీజ్ ఈవెంట్ లో అను ఇమ్మాన్యుయేల్ తన గ్లామ తో కుర్రాళ్ళని అయస్కాంతంలా లాగేసింది. అను ఇమ్మాన్యుయేల్ తన గ్లామర్ పదును చూపించింది. స్లీ లెస్ బ్లౌజ్, చీరకట్టులో అందాలు చూపిస్తూ కుర్రాళ మైమరచిపోయే ఫోజులు ఇచ్చింది. ప్రస్తుతం ఈ పిక్స్ నెట్టింట వైరల్ గా మారాయి.



### బిగ్ బాస్ హౌస్ లో బిగ్ షాక్..

## ఈ వారం ఎలిమినేట్ అయ్యే కంటెస్టెంట్ అతడే, ఆమె కోసమే బలి చేశారా..?

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 4:** కింగ్ నాగార్జున హోస్ట్ గా చేస్తున్న బిగ్ బాస్ సీజన్ 7లో బలమైన కంటెస్టెంట్స్ వెనుదిరగడం ప్రారంభం అయింది. ఆరంభంలో ఎక్కువగా లేడి కంటెస్టెంట్స్ వరుసగా ఎలిమినేట్ కావడం చూశాం. గత వారం నుంచి పురుషులు కూడా ఎలిమినేట్ అవుతున్నారు. గత వారం బిగ్ బాస్ హౌస్ లో స్ట్రాంగ్ కంటెస్టెంట్ గా భావించే సందీప్ మాస్టర్ ఎలిమినేట్ అయిన సంగతి తెలిసిందే. బిగ్ బాస్ సీజన్ 7లో 9వ వారంలో అమర్ దీప్, శోభా శెట్టి, రతిక రోజ్, భోలే షావలి, ప్రియాంక జైన్, టేస్టీ తేజ, ప్రిన్స్ యావర్, అర్జున్ నామినేట్ అయ్యారు. వీరిలో అమర్ దీప్, యావర్, అర్జున్, భోలే మంచి ఓటింగ్ తో సేఫ్ జోన్ లో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక ప్రియాంక లాంటి వారు ప్రతి వారం ఎలాగోలా నెట్టుకొస్తున్నారు. ఇక తేజ, శోభా శెట్టి ఇద్దరూ హౌస్ లో బలమైన కంటెస్టెంట్స్. తేజ ఎంటర్టైన్మెంట్ అందిస్తూ.. శోభా శెట్టి ప్రతి టాస్క్ లో తన వాయిస్ వినిపిస్తూ ముందుకు సాగుతున్నారు. కానీ వీరి ఓటింగ్ మాత్రం చాలా పూర్ గా ఉందట. ఈ నేపథ్యంలో తాజాగా బిగ్ బాస్ 7 నుంచి ఓ సమాచారం లీక్ అయింది. ఈ వారం టేస్టీ తేజ ఎలిమినేట్ కాబోతున్నట్లు తెలుస్తోంది. శోభా శెట్టి కోసమే తేజని బలి చేస్తున్నారు అంటూ ఒక రూమర్ వైరల్ గా మారింది. ఎందుకంటే ప్రతి సారీ శోభా శెట్టి ఓటింగ్ పూర్ గానే ఉంటోంది. కానీ ఏదో ఒక గోల్ మాల్ చేసి ఆమెని సేఫ్ చేస్తున్నారు నయని పావని లాంటి వారిని బలిచేశారు. ఈ సారి కూడా శోభా శెట్టికి తేజ కంటే తక్కువ ఓట్లు పోలయ్యాయా అనే అనుమానాలు ఉన్నాయి. గ్లామర్ పరంగా శోభా శెట్టిని రక్షిస్తున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. ఏది ఏమైనా బిగ్ బాస్ 7 కాస్త ఊహించని సర్ప్రైజ్ లతో షాక్ ఇస్తూనే ఉంది. తేజ ఎలిమినేట్ అవుతున్న నేపథ్యంలో ఆదివారం రోజు హౌస్ లో ఎలాంటి వాతావరణం ఉంటుందో చూడాలి.



# పచ్చబొట్టు చెరిగిపోదులే..

### సమంత ఒంటిపై చెరగని నాగ చైతన్య ముద్ర!



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 4:సమంత తన ఒంటిపై ఉన్న ఓ టాటూ చెరిపివేశారంటూ ప్రచారం జరిగింది. అయితే అది నిజం కాదని తాజాగా బయటపడింది. దీంతో సమంత ఒంటిపై నాగ చైతన్య గుర్తు అలానే ఉండిపోయింది. సమంత-నాగ చైతన్య 2018లో ప్రేమ వివాహం చేసుకున్నారు. గోవా వేదికగా క్రిస్టియన్, హిందూ సాంప్రదాయాలో వీరి పెళ్లి జరిగింది. సమంతను కోడలు చేసుకునేందుకు అక్కినేని ఫ్యామిలీ తిరస్కరించారనే వాదన వినిపించింది. ఏది ఏమైనా పట్టుబట్టి సమంతకు తాళి కట్టాడు చైతు. నాలుగేళ్లు హ్యాపీగా కాపురం చేశారు. వ్యక్తిగత కారణాలతో మనస్పర్థలు తలెత్తాయి. ఇద్దరూ విడిపోయారు. సమంత-చైతు విడివిడిగా ఉంటున్న విషయం బయటకొచ్చింది. విడాకుల వార్తలు హల్చల్ చేశాయి. 2021 అక్టోబర్ నెలలో అధికారికంగా విడాకుల ప్రకటన చేశారు. సమంత సోషల్ మీడియా వేదికగా నాగ చైతన్య మీద అసహనం బయటపెట్టింది. పరోక్షంగా మాజీ భర్తను ఉద్దేశిస్తూ కామెంట్స్ పెట్టింది. కొన్ని ఇంటర్వ్యూలలో నేరుగా ఆరోపణలు చేసింది. నాగ చైతన్య మీద సమంత కోపంగా ఉన్నారన్న విషయం బహిర్గతం అయింది. ఇటీవల సమంత చేసిన ఓ ఫోటో షూట్ చర్చకు దారి తీసింది. ఆమె స్లీవ్ లెస్ బ్లౌజ్ లో బోల్డ్ ఫోజుల్లో కాకరేపారు. ఆ ఫోటోల్లో సమంత రిబ్ క్రింద ఉండాల్సిన టాటూ కనిపించలేదు. దాంతో సమంత ఆ టాటూ తీయించేశారని కథనాలు వెలువడ్డాయి. సమంత ఒంటిపై మూడు టాటూలు ఉన్నాయి. వీపు మీద '%వీజ%' అనే టాటూ ఉంది. %వీజ% అంటే సమంత డెబ్యూ మూవీ ఏమాయ చేసావే టైటిల్ షార్ట్ ఫార్మ్. రెండో టాటూ రిస్ట్ మీద ఉంది. మూడో టాటూ కుడి రిబ్ మీద చేయ్ అని ఉంటుంది. చేయ్ అంటే నాగ చైతన్య నిక్ నేమ్. ఈ టాటూ సమంత చెరిపి వేయించారని వాదన జరుగుతుంది. కాదని తాజా ఫోటోలకు తేలిపోయింది. సమంత లేటెస్ట్ ఫోటో షూట్ లో ఆమె ఎద క్రింది భాగంలో టాటూ అలానే ఉంది. కాబట్టి నాగ చైతన్య జ్ఞాపకం సమంత ఒంటిపై ఇంకా అలానే ఉందన్న మాట. ఇటీవల సమంత పెట్ డాగ్ యష్ నాగ చైతన్య వద్ద కనిపించింది. ఇది కూడా కొత్త అనుమానాలకు దారి తీసింది.

### కళ్లు పేలిపోయేలా మలయాళీ భామ అందాల విందు..

## టైట్ ఫిట్ లో మాళవికా మోహనన్ టెంప్టింగ్ ఫోజులు



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 4:'మాస్టర్' బ్యూటీ మాళవికా మోహనన్ అందాల విందుతో ఇంటర్నెట్ ను ఊపేస్తోంది. గ్లామర్ షోతో నెటిజన్లను మంత్రముగ్ధులను చేస్తోంది. తాజాగా మలయాళీ ముద్దుగుమ్మ పంచుకున్న ఫొటోలు స్టన్నింగ్ గా ఉన్నాయి.

### డ్రెస్ అంత టైట్ అయితే అందాలకు ఊపిరి ఆడేదెలా...

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 4:** అందాలను టైట్ డ్రెస్ లో బంధించి ఊపిరి ఆడకుండా చేసింది జాన్వీ కపూర్. ఒంటిని గట్టిగా హత్తుకున్న దుస్తుల్లో జాన్వీ కపూర్ ని చూసి మనసు పారేసుకుంటున్నారు పోరగాళ్లు. గ్లామర్ ఐకాన్ గా అవతరించింది జాన్వీ కపూర్. ఈ బోల్డ్ బ్యూటీ తాజాగా టైట్ బాడీ కాన్ డ్రెస్ లో టెంపరేచర్ పెంచేసింది. జాన్వీ కపూర్ పరువాల జడివానలో జనాలు తడిసి ముద్దవుతున్నారు. శ్రీదేవి కూతురు అందాలు అదరహో అని కామెంట్ చేస్తున్నారు.

## టెంప్ట్ చేసేలా జాన్వీ కపూర్ గ్లామర్!



## నడుము హైలెట్ అయ్యేలా జబర్దస్త్ కొత్త యాంకర్ కిరాక్ పోజులు...

### అనసూయ, రష్మీలను సవాల్ చేస్తున్న భామ!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 4:** జబర్దస్త్ కొత్త యాంకర్ లంగా ఓణీలో సరికొత్తగా సోయగాల విందు చేసింది. నడుము హైలెట్ అయ్యేలా వయ్యారాలు ఒలకబోసింది. సౌమ్యరావు లేటెస్ట్ ఫోటోస్ వైరల్ అవుతున్నాయి.



Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838